8.1.1999 శుక్రవారం 14 పేజీలు సంపుటి: 71 సంచిక: 2 విడి ప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

**ప్రకటన కర్తలు ... చందాదారులకు మనవి**

జమీన్‌రైతు పాత చందాదారులుగాని, క్రొత్త చందాదారులుగాని, ప్రకటన కర్తలుగాని తాము చెల్లించు చందా లేక ప్రకటన ఖర్చు మా ఆఫీసులోగాని లేక బిల్ కలెక్టర్ వద్దగాని లేక పేపర్ బాయిస్ వద్దగాని చెల్లించి ఆఫీసు రసీదు తీసుకోండి. ఆఫీస్ రసీదు లేకుండా ఇతరుల వద్ద చేసే చెల్లింపులకు మేము బాధ్యులము గాము.

## మాన్యుడైన మన ఎన్‌డిఆర్ మనకిక లేరు!

ఎన్‌డిఆర్‌గా సుపరిచితులైన శ్రీ నాయుడు దశరథరామిరెడ్డి 3వతేది ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు. చాలా కాలం నుంచి అస్వస్థతతో బాధపడుతుండినారాయన. ఏడాదిన్నర క్రితం చిన్న ప్రమాదంలో ఇరుక్కొని, మంచం పట్టారు.



దాని నుంచి కోలుకోక మునుపే లివర్ సమస్య తలెత్తింది. ఎన్ని మందులకూ లొంగలేదు. వైద్యుల శ్రమ ఫలించలేదు. రెండు నెలలపాటు పోరాడి, పోరాడి, అలిసిపోయి, మృత్యుదేవత కౌగిలిలోకి నిశ్శబ్దంగా వదిగిపోయారాయన.

నాయుడు దశరథరామిరెడ్డి గారిది ఆదర్శప్రాయ జీవితం; యువతరానికి మార్గదర్శకత్వం నెరపగల్గిన వ్యక్తిత్వం. నిష్కాపట్యానికి, నిరాడంబరతకు, నిర్మల మానసానికి, నిజాయితీకి ప్రతిరూపం ఎన్‌డిఆర్ జీవితం. నెల్లూరు జిల్లాలో ఆయన్ను చూసి గుర్తించగల్గిన వారి సంఖ్య చాలా తక్కువ; కాని నెల్లూరీయులు గర్వించదగిన సుగుణాలుఆయనలో చాలా ఎక్కువ. అతిసామాన్య రైతు కుటుంబంలో జన్మించి, అసామాన్య వ్యాపారవేత్తగా ఆయన ఎదిగాడన్న విషయం చాలా మందికి తెలియదు; అట్లా తెల్పుకోవాలని ఆయనెప్పుడూ తాపత్రయ పడలేదు.

తోటపల్లిగూడూరు మండలం, మాచర్ల వారిపాళెం ఆయన స్వగ్రామం. అక్కడే ఒక రైస్‌మిల్‌లో చిరుద్యోగిగా ప్రారంభమైంది జీవితం. త్వరలోనే ఆ మిల్లుకు యజమాని అయ్యాడు. అందులోనూ ఎన్నో కష్టాలు, బాధలు, వడిదుడుకులు. ఎక్కువకాలం సాగలేదు ఆ వ్యాపకం. మూతపడిన రైస్ మిల్‌ను విధిలేని పరిస్థితిలో ఎరువుల గోడౌన్‌గా మార్చవలసి వచ్చింది. అదే ఆ తర్వాత ఆయన జీవితాన్ని మలుపు త్రిప్పింది. ఎరువుల కంపెనీలకు గోడౌన్ల అవసరం తీర్చే వ్యాపకంలో ఎంతో లాభసాటి వ్యాపారం దాగివుందన్న సూక్ష్మం గ్రహించిన ఎన్‌డిఆర్ దాన్ని తన జీవన వృత్తిగా మల్చుకున్నారు. ఆ తర్వాత వెనుక చూపే లేదు. మంగుళూరు నుంచి బొంబాయి నవసేన వరకు, కృష్ణపట్నం నుంచి కాకినాడ వరకు, మద్రాసు నుంచి కలకత్తా వరకు దేశంలో ఎక్కడెక్కడ గోడౌన్ల అవసరం వున్నా అక్కడల్లా ఎన్‌డిఆర్ అండ్ కంపెనీ

తొరవ 8వ పేజీలో

## మంత్రికి చీవాట్లు - ఎమ్మెల్యేలకు జోలపాటలు!

జిల్లా తెలుగుదేశం నేతలమధ్య రగులుతున్న స్పర్థల నిప్పు చల్లార్చడం చంద్రబాబుకు అలివికాలేదు. 8వతేది ఉదయం నెల్లూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో రెండు గంటలకుపైగా మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య పంచాయితీ నిర్వహించి నప్పటికీ వారి మధ్య ఐక్యత సాధించలేక పోయారు ముఖ్యమంత్రి.

జిల్లాలో - మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి - ఎమ్మెల్యేలు రమేష్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వర్గాల మధ్య చాలాకాలం నుంచి ఉప్పులో నిప్పుగా వుంది. రమేష్‌రెడ్డి ఎన్‌టిఆర్ బొమ్మ రాద్ధాంతం దాని ఫలితమే. వీరి మధ్య నిర్యుద్ధ సంధి ఒప్పందం కుదర్చడం కోసం చంద్రబాబు ఇదివరలో చాలా ప్రయత్నాలు చేశారు. కాని అవేవీ ఫలించలేదు. పార్టీ పరిశీలకుడి ద్వారా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల ద్వారా చెప్పించి చూశారు. కాని ఎవరూ విన్పించుకోలేదు. దానితో తానే స్వయంగా పూనుకొని, రెండు గంటల సమయం అందుకోసం గెస్టుహౌస్‌లోనే తిష్టవేశారాయన.

మంత్రి చంద్రమోహన్‌రెడ్డిని మొదట పిలిపించి మాట్లాడారు; తర్వాత ఆయన్ను బయటకు పంపించి రమేష్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డిలను విడివిడిగా లోపలకు పిలిపించి వారు చెప్పేది సావధానంగా విన్నాడు. ఆ వెంటనే మంత్రిని మళ్లీ లోపలకు రమ్మని మంతనాలాడారు; చివరలో ఎమ్మెల్యే లిద్దర్ని కలిపి మాట్లాడారు. ఎవరెవరు ఏమి చెప్పారు, వారిలో ఎవరెవరికి ఆయనేమి చెప్పాడన్నది

### జిల్లా నేతలకు జాగ్రత్త చెప్పి వెళ్లాడు చంద్రబాబు!

చిదంబర రహస్యం. తాము, సిఎం తప్ప మరెవ్వరూ ఆ గదిలో లేరు కాబట్టి, ఏమి మాట్లాడిందీ బయటకు చెప్తే తామే నిజాన్ని జారినట్లు రుజువౌతుందని భయ... ఎవరిపాటికి వారు తమ నోళ్లకు ప్లాస్టర్ అతికించేసుకొని వున్నారు.

ముఖ్యమంత్రికి మంత్రిపైన రమేష్... చేసిన ప్రధాన ఫిర్యాదు - తనకు రే... ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ రాదని పత్రిక... వార్తలు వ్రాయిస్తున్నాడన్నది;అందు...

తొరవ 8వ పేజీలో

**సామ్రాట్ క్లినిక్**

ఇన్‌ఫెర్టిలిటీ అండ్ సర్జికల్ రీసెర్చ్ సెంటర్

16/1283, సాయిబాబా మందిరం ఎదురుగా, నెల్లూరు, ఫోన్: 332137

పిల్లలు లేనివారికి ప్రత్యేకమైన గ్యారంటీ చికిత్స కలదు. వివాహమై ఎంతకాలమైనను సంతానములేని దంపతులకు కొత్త పద్ధతుల ద్వారా పరీక్షించి సంతాన ప్రాప్తి కలిగించే ప్రత్యేక సౌకర్యము కలదు.



డాక్టర్ సుధాకర్, ఎం.ఎస్.

డాక్టర్ విజయలక్ష్మి,

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి మరియు రంజాన్ శుభాకాంక్షలు

**Akshit AUTO SPARES** ☎ : 321961

A HOUSE OF TWO WHEELERS SPARES

అక్షిత్ ఆటో స్పేర్స్

నమ్మకమైన ద్విచక్ర వాహన విడిభాగాలకు



SHOP #13, SAI LEELA COMPLEX, BESIDE BOSSOTO CAKES, 23-1450, TRUNK ROAD, NELLORE - 3.

KINETIC HERO HONDA LML KAWASAKI 4 STROKE YAMAHA RX100 SUZUKI Luna

నెల్లూరుసంగతులు

# రోడ్డు వేయకుండానే బిల్లెట్లా చెల్లించారు?

రోడ్డు వేయకుండానే నిధులు డ్రా చేసిన జన్మభూమి పనుల కన్వీనర్, ఇంజనీర్‌ను సస్పెండ్ చేయమని డివైఎఫ్ఐ కార్యకర్తలు, ప్రజలు - నెల్లూరుఎమ్మెల్యే, మునిసిపల్ కమీషనర్, నోడల్ అధికారులను ఘెరావ్ చేశారు. 2తేది 12వార్డులోని లక్ష్మీపురంలో పర్యటించేందుకు ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, అధికారులతో కలసి వెళ్లారు. ఈ దశలో ప్రజలు మూకుమ్మడిగా వచ్చి ఎమ్మెల్యే, అధికారులను కదలనీయకుండా చేశారు. ఈ ప్రాంతంలో మంజూరైన మెటల్ రోడ్డుకు లక్షా 80వేల రూపాయలు

## నెల్లూరు టౌన్‌లో పబ్లిక్ లూటీ - ఎమ్మెల్యేను నిలదీసిన జనం!

మంజూరయ్యాయి. కాని రోడ్డు వేయకుండానె జన్మభూమి పనుల కన్వీనర్, ఇంజనీరు కుమ్మక్కై, నిధులు భోం చేస్తే మౌనం చేస్తున్నారని ప్రజలు నిలదీయడంతో ఎమ్మెల్యే, అధికారుల నోట మాట రాలేదు. వారంలోగాల్లో అసలు విషయాన్ని పరిశీలించి రోడ్డు వేయడంతోపాటు, ఇంజనీరింగ్ అధికారి, జన్మభూమి కన్వీనర్‌పై తగిన చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించారు. ఈ నిలదీసే కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరహరి నాయకత్వం వహించారు.

## కృష్ణాపట్నం రోడ్డుపని పరమ అధ్వాన్నం!

నెల్లూరు టౌన్ నుంచి కృష్ణాపట్నం వైపుగా వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డుకు అధ్వాన్నంగా మరమ్మత్తులు చేస్తున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పనుల మూలంగా రోడ్డుపై వాహనాలతోపాటు, ప్రజలు నడవడం కూడా కనాకష్టమై పోయింది. టౌన్‌కు తూర్పు వైపుగా హరనాథపురం, అపోలో హాస్పిటల్, ధనలక్ష్మీపురం, వావిలేటిపాడు మీదుగా ముత్తుకూరు, కృష్ణాపట్నం వెళ్లే రోడ్డు అధ్వాన్న స్థితికి చేరుకుంది. ఈ రోడ్డు మరమ్మత్తులను కాంట్రాక్టర్‌కు అప్పచెప్పారో లేక ఆర్‌అండ్‌బి అధికారులు స్వయంగా చేశారో తెలియదు కాని పరమ అధ్వాన్నంగా పని పూర్తి కావించారు. కాసింత తారును గుంటా మిట్టల రోడ్డుపై వెదజల్లి పెద్ద పెద్ద రాళ్లను పరచి, రోలర్‌తో తొక్కించి పని అయ్యిందని పించారు. దీనిపై చిప్స్ పరచి చదును చేయక పోవడం వల్ల పాదచారులు ఈ రోడ్డుపై నడుస్తుంటే రాళ్లు గుచ్చుకొంటున్నాయి. ద్విచక్రవాహనాల టైర్లు కూడా దెబ్బ తింటున్నాయి. రోడ్డు వేసిన తీరువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. తన నియోజక వర్గ పరిధిలోని ఈ పరమ చెత్త రోడ్డు మరమ్మత్తు పనులను ఐదుశాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చూడలేదా? చూసీ ఊరు కున్నారా?

## లక్షకు చేరుకున్న కాంగ్రెస్ సభ్యత్వాలు!

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు డిసిసి అధ్యక్షుడు సివి. శేషారెడ్డి చెప్పారు. 3తేది విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు లక్ష మందికిపైగా పార్టీ సభ్యత్వం తీసుకొన్నారు. మరెందరో సభ్యత్వాలు తీసుకొనేందుకు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 19తేదీ తిరుపతిలో ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు డిసిసి ప్రత్యేక శ్రద్ధ వహించి పనిచేస్తుందన్నారు. ఈ నెల 10, 11, 12

తరువ 13వ పేజీలో



నెల్లూరు న్యూటాకీస్ వద్ద మూతలేని డ్రైనను పరిశీలించి, మునిసిపల్ కమీషనర్‌ను మందలిస్తున్న మంత్రి పరసారత్నం. ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, ఆనందరెడ్డి ప్రక్కన వున్నారు.

ఎస్.పి. గారి సామాజిక విశ్లేషణ

## సంపన్నులెక్కువ - సుమనస్కులు తక్కువ!

సమాజానికి సేవ చేసే వారికి పోలీసుల సహకారం ఎల్లప్పుడూ వుంటుందని జిల్లా ఎస్పీ సివి. నరసయ్య చెప్పారు. 1తేదీ విజయమహల్ సెంటర్‌లో పౌర సమితి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. సమాజంలో డబ్బున్న వారు ఎక్కువ, మంచి మనసున్నవారు తక్కువగా వున్నారని చెప్పారు. సమితి అధ్యక్షుడు రంగనాథం మాట్లాడుతూ సమితి సభ్యులు 13వ వార్డులో జన్మభూమి క్రింద నిర్మిస్తున్న రోడ్డుకు 30 శాతం నిధులు విరాళంగా ఇచ్చాం. తిరుపతిలోని నవజీవన్ విశ్వవిద్యాలయంలో చదువు కొంటున్న 72 మంది చెవిటి, మూగ, అంధపిల్లలకు చదువుకొనేందుకు అయ్యే వ్యయాన్ని సమితిభరిస్తున్నట్లు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సైదా, గరిమెళ్ల వెంకట రమణయ్య, సమితి సభ్యులు మల్లారెడ్డి, ఎల్లప్ప, సివి. శేషయ్య రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్డులు, స్థలాల కోసం సిపిఎం నిరసన

నెల్లూరుటౌన్‌లో నివేశన స్థలాలతో పాటు, రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు వెంటనే వాటిని అందించాలని టౌన్ సిపిఎం శాఖ 4తేదీ ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించింది. ప్రభుత్వం వాగ్దానాలు చేయడం మినహా వాస్తవంగా సమస్యలు పరిష్కరించడం లేదని సిపిఎం కౌన్సిలర్ మాదాల వెంకటేశ్వర్లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ

తరువ 13వ పేజీలో

## "నెల్లూరు జిల్లాలో రైతులు అడగడానికి పనేలేదు!"

జిల్లాలో జన్మభూమితోపాటు, ఇతర పథకాల క్రింద చేపట్టిన ఇరిగేషన్ పనుల వల్ల జిల్లా సస్యశ్యామలమై పోయిందని ఐదుశాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వాక్రుచ్చారు. 1తేదీ అల్లీపురంలోని తన స్వగృహంలో విలేఖరులకు గొడ్డుకారం చేపల పులుసు వడ్డించి; ఈ తియ్యటి కబురు చెవిన వేశారు. 98-99 సంవత్సరంలో 36 కోట్ల 72లక్షల రూపాయలు ఖర్చుపెట్టి జిల్లాలో వివిధ ఇరిగేషన్ పనులు చేపట్టాం. రానున్న సంవత్సరంలో 38 కోట్ల 98 లక్షలు వెచ్చించేందుకు ప్రణాళిక సిద్ధపరిచాం. ఈ పనులు కూడా పూర్తయితే ఇరిగేషన్ పరంగా జిల్లాలో ఒక చిన్న పని కూడా మిగిలి వుండదు. ఇప్పటి వరకు జరిగిన పనుల మూలంగా అదనంగా 50వేల ఎకరాల్లో వ్యవసాయం చేసేందుకు అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. పంట దిగుబడి కూడా పెరగడం మూలంగా జిల్లాలో రైతు రాజ్యం ఏర్పడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారాయన. జిల్లాలో ఆరవ

### అడగకుండానే పనులన్నీ చేయించేశాడట మంత్రి సోమిరెడ్డి!

విడత జన్మభూమి కార్యక్రమం వరకు 118 కోట్ల రూపాయల విలువ చేసే పనులు చేసేందుకు శాంక్షన్ వుత్తర్వులిస్తే, 100 కోట్ల రూపాయల మేర పనులు జరిగాయి. 9వ విడత జన్మభూమిలో 15 కోట్లు విడుదల

తరువ 13వ పేజీలో


సంక్రాంతి శుభాకాంక్షలు



| | |
|---|---|
| TAFE-18-I | 18 HP |
| TAFE-25-DI | 25 HP |
| TAFE-30-DI | 30 HP |
| MF-1035 | 35 HP |
| MF-1035-DI | 36 HP |
| MF-375 | 75 HP |
| TAFE-30-DIJS | 30 HP |
| MF-1035-DIJS | 36.5 HP |
| MF-245-DIJS | 45 HP |

...శ్వసనీయమైనవి, ఇబ్బంది మరియు అంతరాయము లేకుండా పనిచేసేవి.
...మైనవి. ❋ డీసిల్ ఖర్చు డబ్బు ఆదా ❋ అతి సులభముగా నడపగలిగినది
...గ వచ్చేది ❋ నిర్వహణ ఖర్చు తక్కువ
...శక్తి అధికం.

❋ ఖర్చైతే మంచి...
❋ ఎక్కువ బరువులను...
మాస్ ఫెర్గూసన్ మరియు...

...హారాజులు
TAFE

సంక్రాంతి శుభాకాంక్షలతో
విమల్ మిల్లువారి
15%
డైరక్ట్ ఆఫర్
డిస్కౌంటు
ఈ అపూర్వ అవకాశం 14-12-98 నుండి 20-1-99 వరకు
ఓన్లీ విమల్
VIMAL
మిల్స్ షోరూం
ఉపయోగించండి
...నెల్లూరు. ఫోన్: 320257

# ఎండే పైర్లకు ఎండమావి నీళ్లేనా?



చిల్లకూరు మండలం ఏరూరు గ్రామంలో జన్మభూమి వైద్యశిబిరంలోని డాక్టర్లకు సూచనలు ఇస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ప్రక్కన గూడూరు ఎమ్మెల్యే దుర్గాప్రసాద్ వున్నారు.

జిల్లాలో ఎండుతున్న పైర్లను ఆదుకుంటానని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇచ్చిన హామి నీటిమూటగానే మిగిలిపోయింది. మెట్ట ప్రాంతాల్లో చెరువులు ఎండిపోవడంతో చేతికి అందివచ్చే దశలో వున్న వరిపైరు నిలువునా ఎండి పోతూంది. ఆత్మకూరు, రాపూరు, కావలి, ఉదయగిరి నియోజక వర్గాల్లో 75వేల ఎకరాల్లో వరిపైరు నీళ్లు లేక నాశనం అయిపోతోందని వ్యవసాయ శాఖ అధికారులు కూడా ప్రకటించారు.

కాలువలు, చెరువుల పూడికలు, మరమ్మత్తుల పేరుతో కోట్లు క్రుమ్మరిస్తున్న అధికారులకు ఎండుతున్న పంటలను ఆదుకోవాలన్న స్పృహే లేదు. నవంబర్ నెలలో జిల్లాలో ఆశించినంత వర్షపాతం లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. ఈ అసాధారణ పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని చంద్రమోహన్‌రెడ్డి హామీ ఇచ్చి రెండువారాలైంది. ఎండేపైర్లకు తియ్యటి మాటల నీటిమూటల్లో నుంచి నీరు పిండుకోమని ఆయన వుద్దేశ్యమేమో! గతంలో జిల్లాలో ఇటువంటి పరిస్థితే ఉత్పన్నమైతే, దగ్గరలో ఉన్న కాలువలు, గుంటల నుండి నీరు తోడుకొని పొలాలకు మళ్లించేందుకు 'సేవ్‌క్రాప్ స్కీమ్' పేరుతో ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందించింది. ఈ పథకం అమలులో ఒకటీ అరా అవకతవకలు జరిగినా, మొత్తం మీద మంచి ఫలితాన్నే ఇచ్చింది. ఇప్పుడు కూడా మెట్ట ప్రాంతాల్లో ఇటువంటి దుస్థితే నెలకొన్నా, పనికిమాలిన జన్మభూమి పనుల ప్రచార హడావుడిలో రైతుల గురించి పట్టించుకొన్న నాథుడే లేకుండా పోయారు. ఆత్మకూరు, ధగదర్తి, కావలి, కొండాపురం, కలిగిరి, మర్రిపాడు, దుత్తలూరు, తదితర మండలాల్లో ఎండుతున్న పంటలను పరిశీలించి సత్వరం నీరు సరఫరా చేయకుంటే ప్రమాదమని హెచ్చరిస్తూ అధికారులు తయారు చేసిన నివేదికలను మంత్రివర్యులు బుట్ట దాఖలు చేసేశారు.

## మర్రిపాడు పోలీసు స్టేషన్ ప్రారంభం

డిసి పల్లి నుండి పోలీసు స్టేషన్ను మర్రిపాడుకు తరలించడంలో సదుద్దేశమే

**జిల్లావార్తలు**

తప్ప అన్యం లేదని ఎస్పీ నరసయ్య అన్నారు. మండల కేంద్రం కావటం ఒకటీ, గ్రామాలకు కేంద్ర బిందువు కావటం మరొకటి - పోషించి కడపజిల్లా సరిహద్దు గ్రామం కావడం - ట్రాఫిక్ రాకపోకల రద్దీ ఇత్యాది కారణాల వల్ల మర్రిపాడుకు మార్చామన్నారు. ఈ స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి అడిషనల్ ఎస్పీ కుమార్, ఆత్మకూరు డిఎస్పీ జిటి. పతి, మండలాధ్యక్షుడు పుట్టా బ్రహ్మానందరెడ్డి, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తారానాథ్, ఆత్మకూరు, డిసి పల్లి ఎస్ఐలు వేమారెడ్డి, విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## అధికారుల వైఫల్యం

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులుగా చెయ్యాలని ముఖ్యమంత్రి ఉద్బోధిస్తుంటే మర్రిపాడు మండలాధికారులు మాత్రంపినుబోతు మీద వానకురిసిన చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలను భాగస్వాములుగా చెయ్యటం సంగతి దేవుడెరుగు - పత్రికలకు సమాచారాన్ని అందించటంలో కూడా

తరువ 13వ పేజీలో

# మంత్రి డిన్నరు ఖర్చుకు ఇంటికింతని ముడుపా?

సంగం మండలం పెరమన గ్రామానికి జనవరి 7న జన్మభూమి కార్యక్రమానికి మంత్రి వస్తున్నాడు. డిన్నరు ఖర్చుల క్రింద ఇంటికి రు125లు ఇవ్వండని ఎమ్మెల్యే లక్ష్మయ్య నాయుడు అనుచరులు దండుతున్నారు.

అంతేకాదు పెరమన గ్రామంలో జన్మభూమి రోడ్డు నాసిరకంగా ఉందని రాసిన జమీన్‌రైతు - కాంగ్రెస్ పత్రికనీ; రోడ్డుబాగున్నా, లేకపోయినా లక్ష్మయ్య నాయుడు ఉన్నంత వరకు మా బిల్లులు మాకు టంచన్‌గా వస్తాయంటున్నాడు ఆ కాంట్రాక్టరు. అనధికారులు కాకుండా, అధికారులు వచ్చి రోడ్డు తనిఖీ చేస్తే జరిగిన భాగోతమంతా చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం అంటున్నారు గ్రామస్తులు. డిన్నరు ఖర్చులకు ఇంటికి రు125లు ఇవ్వని వాళ్లకు కాలనీలో ఇల్లు లేదు పొమ్మంటున్నారట.

# జన్మభూమి బాయ్‌కాట్!

ఆత్మకూరు మండలంలోని కరటంపాడు, సౌతాను పల్లి గ్రామాల ప్రజలు జన్మభూమిని బహిష్కరించారు. నీళ్లు లేక మా పంటలు మలమల మాడిపోతుంటే జన్మభూమి ఎందుకండీ మా ఖర్మభూమి అని అధికారులను నిలదీశారు. వెయ్యి ఎకరాల పంట ఈ ఊళ్లో నీళ్లు లేక ఎండిపోతున్నది.

రేవూరులో కూడా ఇదే వరస. పట్టాదారు పాసుపుస్తకాలకు వెయ్యి రూపాయలివ్వాలని డిమాండ్ పెట్టారు. పంట కాలువ పూడిక తీయించమని, దాన్ని జన్మభూమిలో చేర్చమని ఏడాది క్రితం విన్నవించుకొన్నా నేటి దాకా దిక్కులేదు. ఆ ఆగ్రహంతో ఆవూరి ప్రజలు అధికారులను గ్రామంలోకి రానియ్యకుండా వెనక్కి పంపేశారు. రేవూరు సంఘటనల్ని ముఖ్యమంత్రికి ఫోనులో చెప్పారు కూడా. మీ సమస్యల్ని ఫ్యాక్స్ ద్వారా పంపండి, వారంరోజుల్లో ఉత్తర్వులిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వార్త

## విషాదంగా ముగిసిన విహారయాత్ర

తోటపల్లి గూడూరు మండలం ముత్యాలతోపు పట్టుపాశెం సముద్రతీరంలో ఆదివారం 10 మంది విద్యార్థులు స్నానానికని వచ్చారు. పెద్ద అలతాకిడితో ముగ్గురులోనికి పోగా, స్థానికులు ఒకరిని

తరువ 13వ పేజీలో

# జన్మభూమి పనుల్లోనే కాదు స్వాహాలోనూ నెల్లూరు ఫస్ట్!

జిల్లాలో జన్మభూమిపనులకు ఇంత వరకు ప్రభుత్వ వాటాకింద 45 కోట్ల రూపాయలు వెచ్చించామని; ప్రజల భాగస్వామ్యంలో 100 కోట్లకు పైగా పనులు చేశారనిజిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి తెలియజేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తం నిధులు వ్యయం చేయడంతో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే జన్మభూమి అమలులో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. జన్మభూమి పనుల అవినీతికి కూడా నెల్లూరు జిల్లా అగ్రస్థానం సాధించిందన్న వాస్తవాన్ని కలెక్టర్‌గారు తన నోటితో చెప్పలేరు కదా?

జన్మభూమి గ్రామ సభల్లో లక్షా 36వేల అర్జీలు రాగా, ఇంత వరకు 33,459 అర్జీలను పరిష్కరించి, మిగిలిన వాటిని తిరస్కరించామని చెప్పారు. జిల్లాలో జన్మభూమి క్రింద ఇంత వరకు 1700 రోడ్లు, 278 మంచినీటి వనరులు, 241 డ్రెయిన్‌లు, 717 సాగునీటి వనరులు, 31 పశువైద్య, 21 ఏపీహెచ్ భవనాలు, 734 పాఠశాల భవనాలు తదితరాలు నిర్మించినట్లు కలెక్టర్ లెక్కలు చెప్పారు. వనంమనం - పరిశుభ్రం క్రింద దాదాపు మూడు కోట్ల మొక్కలు నాటారని కలెక్టర్ అన్నారు.


నూతన సంవత్సర బంపర్ డిస్కౌంట్ హంగామా !

జెంట్స్ రెడీమేడ్స్‌పై 50% వరకు డిస్కౌంట్

విమల్ జంక్షన్ A/C

కాపువీధి, నెల్లూరు.
ఫోన్: 325420

అన్ని బిల్లుల సూటింగ్స్ షర్టింగ్స్‌పై 25% వరకు డిస్కౌంట్

ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే!




నాయుడు దశరథరామిరెడ్డి గారు

## అశ్రుతర్పణం

చెలికాడై - రమ్మని పిలుచు - నొకవేళ
మామయై - మరిదిని మురిపించు - నొకవేళ
దాతయై - ధన సాయమొసగు - నొకవేళ
సుబుద్ధియై - బోధ చేయు - నొకవేళ
నేర్పరియై - ఓరిమితో యోచనలందించు - నొకవేళ
అట్టి మా బావమరిది మమ్ములవిడిచి
శివసాయుజ్యమునకు జనియె -
విధాత వ్రాత తప్పింప ఎవరి తరము?

అభిమాన అశ్రునయనాంజలులతో
పొన్నలూరు ఆదిశేషారెడ్డి

ప్రముఖ పారిశ్రామికవేత్త, మైకామైనర్
మా అభివృద్ధికి కారకులు, మా తండ్రి

# నాయుడు దశరథరామిరెడ్డి గారు

3.1.1999 తేది పరమపదించారు.

వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తర క్రియలు** 13.1.1999 తేది .... బుధవారం .... నిలుపు
14.1.1999 తేది .... గురువారం .... పెద్దకర్మ

నెల్లూరు, టెక్కేమిట్టలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

భార్య : **నాగేశ్వరమ్మ**


కుమారులు .. కోడళ్ళు : **నాయుడు ఆదికేశవులు ... కామాక్షమ్మ**
**నాయుడు నారాయణరెడ్డి ... ప్రతిమ**

మనుమలు ... మనుమరాళ్ళు :
**అమర నారాయణరెడ్డి, అజిత, అమృతేష్, ఆశ్రిత, అవంతి**


కుమార్తె ... అల్లుడు : **సిద్ధవరపు విమలమ్మ ... శివకుమార్‌రెడ్డి**

మరియు **కుటుంబ సభ్యులు ... ఆఫీసు సిబ్బంది**

# ఉత్తరక్రియలు



# శ్రద్ధాంజలి



## కీ.శే. నాయుడు దశరథరామిరెడ్డిగారు

(వ్యవస్థాపకులు : ఎన్.డి.ఆర్. గ్రూప్ ఆఫ్ కంపెనీస్)

నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు మండలంలోని, మాచర్లవారిపాళెం అనే చిన్న గ్రామంలో రైతు కుటుంబములో జన్మించి అతిసాధారణ విద్యతో రైతుగా జీవితం మొదలెట్టి, నెల్లూరు జిల్లాలోనే అతిపెద్ద వ్యాపారవేత్తగా ఉద్భవించి, నాలాంటి ఎందరో సాధారణ రైతు కుటుంబంలో నుంచి వచ్చిన యువకులను ప్రోత్సహించి, జీవన మార్గాన్ని చూపించిన " ఓ మహనీయా" మీకివే నా ప్రణామములు.

మీ వద్ద గడిపిన 14 సంవత్సరముల కాలం, 14 క్షణాల్లా తీపి గుర్తులుగా జీవితాంతం నా మదిలో మెదలుతూనే వుంటాయి. కనీసం డిగ్రీ చదువు కూడా పూర్తిచేయని నన్ను చిరుద్యోగంతో ఆదరించి, ప్రతినిత్యం ప్రోత్సహిస్తూ **చీఫ్ ఎగ్జిక్యూటివ్** స్థాయిని అందుకునేలా చేశారు. అది కేవలం మీ ఆశీస్సులతోనే సాధ్యమైనదని నేనెప్పటికీ భావిస్తాను. మీ వద్ద నేను గడించిన అనుభవంతో 1994 జూలై 29న మిమ్మల్ని వీడి నేను స్థాపించిన **బాలాజీ వేర్ హౌసింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్** అనే చిన్న సంస్థ, ఈనాడు అనేక శాఖలతో ప్రకాశవంతమై వెలుగొందుతూ ఉన్నదంటే అది కేవలం మీరు పెట్టిన దయాభిక్షే

ఈ విధంగా నాలాంటి ఎంతోమంది యువకులను ప్రోత్సహించి, ఆశీర్వదించి, భువి నుండి దివికేగిన ఓ మహాశయా! మీ ఆత్మ శాంతించాలని, మీ కుటుంబ సభ్యులకు శాంతి కలగాలని సర్వేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ, మీ మార్గాన్ని ఎంచుకొన్న నేను ఎల్లవేళలా మీరు చూపిన వెలుగుబాటలో నడుచుకుంటానని సజల నేత్రాలతో ప్రమాణం చేస్తూ ఎప్పటికీ మిమ్మల్ని మరువలేని...

మీ విశ్వాసపాత్రుడు

**కలికి కోదండరామిరెడ్డి**

మేనేజింగ్ డైరెక్టరు

**బాలాజీ వేర్‌హౌసింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్**

నెం. 164, 1st మెయిన్, చామరాజపేట, బెంగుళూరు - 18

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Aruna Graphics, Nellore